
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం । 28 । జూన్ । 2023



సోమశిలలో నీటి నిల్వ

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో మంగళవారం సాయంత్రానికి 30.903 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయంలో 91.839 మీటర్ల నీటిమట్టం నమోదైంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.60,340
22 క్యారెట్లు ఆర్నమెంట్ (గ్రా)	రూ.5,419
3 శాతం జీఎస్టీతో..	రూ.5,582
నవర (8 గ్రా)	రూ.44,656

గరిష్టం/కనిష్టం
37.8 /30.0

వాతావరణం

మంగళవారం గాలిలో తేమ 43 శాతం ఉంది. బుధవారం ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. వాతావరణం చల్లగా ఉండే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

డిగ్రీ పరీక్షల్లో 33 మంది డిబార్

వెంకటాచలం: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల్లో మంగళవారం నిర్వహించిన డిగ్రీ పరీక్షల్లో 33 మంది డిబార్ అయినట్లు ఆ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆర్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నిర్వహించిన నాలుగో సెమిస్టర్ పరీక్షకు 7,681 మంది విద్యార్థులు హాజరుకావాల్సిఉండగా 7,156 మంది హాజరై, 525 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. వివిధ పరీక్ష కేంద్రాల్లో 22 మంది డిబార్ అయ్యారని తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించిన ఆరో సెమిస్టర్ పరీక్షకు 1,256 మంది విద్యార్థులు హాజరుకావాల్సిఉండగా 739 మంది హాజరై, 517 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. వివిధ పరీక్ష కేంద్రాల్లో 11 మంది డిబార్ అయినట్లు తెలిపారు.

రేపు శ్రీవెంగమాంబ 16 రోజుల పండగ



వెంగమాంబ దేవస్థానం

దుత్తలూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన నర్రవాడ వెంగమాంబ అమ్మవారి ఉత్సవాల 16 రోజుల పండగ గురువారం జరగనుంది. బ్రహ్మోత్సవాల్లో శ్రీవెంగమాంబ అమ్మవారు – గురవయ్యస్వామి దంపతుల కల్యాణం జరిగిన రోజు నుంచి 16వ రోజు ఈ పండగ నిర్వహించడం ఆనవాయితీ. ఈ వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు, దేవదాయశాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు నిర్వహించనున్నారు.

రెండో యూనిట్లో నిలిచిన విద్యుదుత్పత్తి

ముత్తుకూరు: మండలంలోని నేలటూరులో ఉన్న శ్రీదామోదరం సంజీవయ్య ఏపీ జెన్‌కో ప్రాజెక్ట్‌లో సాంకేతిక కారణాల వల్ల 2వ యూనిట్లో విద్యుదుత్పత్తి నిలిపివేసినట్టు మంగళవారం ఇంజినీర్లు తెలిపారు. అయితే, 1వ యూనిట్లో 425 మెగావాట్లు, 3వ యూనిట్లో 665 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతున్నట్లు వెల్లడించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- డీపీఓ సుస్మిత

బుచ్చిరెడ్డిపాళెం: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలని డీపీఓ సుస్మిత అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని ఇస్కపాళెం సచివాలయం–3ని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు ఇంటి ముంగిటకే అందుతున్నాయన్నారు. సచివాలయ ఉద్యోగులు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి రోజూ సచివాలయంలో 'స్పందన' కార్యక్రమం నిర్వహించి, అందులో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలన్నారు. అనంతరం స్థానికంగా జరుగుతున్న 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆమె వెంట తహసీల్దార్ సుధీర్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

'అమ్మఒడి' వరం



అమ్మఒడి పథకం పేద విద్యార్థుల చదువుకు బాసటగా నిలుస్తోంది. ప్రభుత్వం ప్రతి ఏటా అందించే ఆర్థిక సహాయం ద్వారా విద్యార్థుల చదువుకు భరోసా ఏర్పడుతోంది. విద్యార్థుల చదువు కోసం వారి తల్లుల ఖాతాల్లో ఏటా ప్రభుత్వం రూ.15 వేల చొప్పున జమ చేస్తూ అండగా నిలుస్తోంది. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి అమ్మఒడి పథకం లబ్ధిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నారు.

నేడు 4వ ఏడాది ఈ పథకం వర్తింపు

- 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు
- జిల్లాలో 1,94,842 మంది విద్యార్థులకు లబ్ధి
- రూ.292.26 కోట్లు తల్లుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్న ప్రభుత్వం
- సంతోషం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు



నెల్లూరు (టౌన్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'జగనన్న అమ్మఒడి' పథకం పేద విద్యార్థుల పాలిట వరంగా మారింది. పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు చదువు భారంగా మారుతున్న క్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'అమ్మఒడి' పథకాన్ని ప్రవేశపెట్టారు. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న అర్హులైన పేద విద్యార్థులకు రూ.15 వేల చొప్పున వారి తల్లుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోంది. ఈ ఏడాది జిల్లాలో మొత్తం 1,94,842 మంది విద్యార్థులు 'అమ్మఒడి' పథకానికి ఎంపికయ్యారు. ఇందుకు సంబంధించి మొత్తం రూ.292.26 కోట్లను ఆయా బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. బుధవారం పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాంలో వరుసగా 4వ ఏడాది 'జగనన్న అమ్మఒడి' కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

జిల్లాలో మొత్తం 3,446 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. వీటితోపాటు 208 కార్పొరేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 2,87,190 మంది విద్యార్థులు చదువుతున్నారు. కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు దాదాపు 58 వేల మందికి పైగా ఉన్నారు. వీరిలో అర్హులైన ప్రతి విద్యార్థికి అమ్మఒడి పథకం నగదును అందిస్తోంది. అయితే ఇద్దరు పిల్లలు కలిగి ఉండడం, ప్రభుత్వ ఉద్యోగి కావడం, ఇన్‌కం టాక్స్ చెల్లించడం, నెలకు 300 యూనిట్ల విద్యుత్ వినియోగం తదితర వాటిని ఉపయోగించేవారు అమ్మఒడి పథకానికి అర్హులు కాదు. అమ్మఒడి పథకానికి సంబంధించి ఎలాంటి సిఫార్సులకు తావులేకుండా అధికారులు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇప్పటికే అర్హులైన వారు అమ్మఒడి పథకానికి సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం లబ్ధి అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

1,94,842 మంది ఎంపిక

ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 1,94,842 మంది విద్యార్థులను అమ్మఒడి పథకానికి ఎంపిక చేశారు. ఒక్కో విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం రూ.15 వేల చొప్పున జమ చేస్తుంది. 2021–22, 2022–23 విద్యా సంవత్సరాలకు సంబంధించి కొత్త జిల్లాల ప్రకారం విద్యార్థులను అమ్మ ఒడి పథకానికి ఎంపిక చేశారు.

తల్లిదండ్రుల ఆనందం

అమ్మఒడి పథకం అమలుపై పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం లబ్ధి ద్వారా తమ పిల్లల చదువుకు భరోసా ఏర్పడిందని చెబుతున్నారు. గతంలో పిల్లల చదువులకు అప్పులు చేసి చదివించే వాళ్లమని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టాక తమకు ఆర్థిక ఇబ్బందులు తొలగి తమ పిల్లలను చదివించుకుంటున్నామంటూ ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలల్లో 'మనబడి నాడు–నేడు' కార్యక్రమం ద్వారా అన్నిరకాల మౌలిక వసతులు కల్పించి అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయ మంటున్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం, సీబీఎస్ఈ సిలబస్, అధునాతన పద్ధతుల్లో విద్యాబోధన, ట్యాబ్‌లు అందజేయడం లాంటివి అమలు చేయడం పేద విద్యార్థులకు వరమని చెబుతున్నారు.

నాలుగు విడతల్లో అమ్మఒడి పథకం అమలును ఒకసారి పరిశీలిస్తే..

సంవత్సరం	విద్యార్థులు	ఇచ్చిన నగదు (రూ.కోట్లలో)
2019-20	2,20,607	330.91
2020-21	2,43,497	365.24
2021-22	2,00,366	300.54
ఈ ఏడాది..	1,94,842	292.26 (బుధవారం జమ)

ప్రతి ఏటా లబ్ధి



మా అబ్బాయిల్లో ఒకరు 6వ తరగతి, ఇంకొకరు 7వ తరగతి చదువుతున్నారు. గతంలో పిల్లల చదువుల కోసం ఇబ్బందులు పడేవాళ్లం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఏటా అమ్మఒడి పథకం ద్వారా రూ.15 వేలు లబ్ధి పొందుతున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు జగనన్న విద్యాకానుకలో విద్యాసామగ్రి, గోరుముద్ద.. ఇలా ప్రభుత్వం అన్నీ ఉచితంగా అందిస్తోంది.

– ఖాజాబీ, వెంగళరావునగర్

సీఎంకు రుణపడి ఉంటాం



మా అమ్మాయి వెంగళరావునగర్ మున్సిపల్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది. గతంలో పిల్లల చదువుల కోసం అప్పులు చేయాల్సి వచ్చేది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ప్రతి ఏడాది 'అమ్మఒడి' పథకం ద్వారా రూ.15 వేలు అందుతోంది. సీఎంకు ఎప్పుడూ రుణపడి ఉంటాం.

– దుర్గ, విద్యార్థిని తల్లి

అర్హులైన ప్రతి ఒక్కరికీ 'అమ్మఒడి'



ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న అర్హులైన ప్రతి విద్యార్థికీ అమ్మఒడి పథకాన్ని అందజేస్తున్నాం. ఈ పథకం వర్తింపులో ఎలాంటి సిఫార్సులకు తావులేదు. నిబంధనల మేరకు అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తున్నాం. ఈ పథకానికి ఎంపికైన విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం బుధవారం నగదు జమ చేస్తుంది.

– గంగాభవాని, డీఈఓ

ఉదయగిరి సమన్వయకర్తగా రాజగోపాల్‌రెడ్డి

- ప్రకటించిన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం



మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ప్రకటించింది. ఆయన మేకపాటి రాజమోహన్‌రెడ్డి రెండో సోదరుడు. ఇతను విద్యాపరంగా డిగ్రీ పూర్తి చేశారు. నలభై ఏళ్లుగా కేఎంసీ కన్‌స్ట్రక్షన్స్‌లో కాంట్రాక్టర్‌గా ఉంటూ బెంగళూరులో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ఆయన కుమారులిద్దరికీ కాంట్రాక్టు బాధ్యతలు అప్పగించారు. 1983లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి రాజకీయ ప్రవేశం చేసిన నాటి నుంచి ఆయన ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి కీలకపాత్ర పోషించారు. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మేకపాటి విక్రమ్‌రెడ్డి పోటీ చేసిన సమయాల్లో కూడా ఈయన కీలకపాత్ర పోషించారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా ఉన్న మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని ఇటీవల వైఎస్సార్‌సీపీ నుంచి బహిష్కరించిన నేపథ్యంలో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి మేకపాటి కుటుంబం నుంచి ఆదాల రచనారెడ్డి (మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూతురు)ని బరిలోకి దించాలని భావించారు. అయితే ఆమె రాజకీయాలపై ఆసక్తి చూపకపోవడంతో ఆయన చిన్న తమ్ముడు రాజగోపాల్‌రెడ్డికి అవకాశం కల్పించాలని ఇటీవల ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డితో కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఈ క్రమంలో రాజగోపాల్‌రెడ్డిని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు. దీంతో పార్టీ కేడర్‌లో నూతనోత్సాహం నెలకొంది. సమన్వయకర్త నియామకంతో పార్టీ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టండి

- వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు రేంజ్ ఐజీ



నెల్లూరు(క్రైమ్): నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు పోలీసు అధికారులను ఆదేశించారు. గుంటూరులోని తన కార్యాలయం నుంచి ఆయన మంగళవారం రాత్రి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి, ఏఎస్పీ, డీఎస్పీలు కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. గంజాయి, చోరీ కేసులు, విజిబుల్ పోలీసింగ్, రోడ్డు ప్రమాదాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఓఈ(ఓరల్ ఎంక్వైరీ), 'జగనన్నకు చెబుదాం' తదితర అంశాలపై ఎస్పీని ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక శక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు.

రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయండి

- కలెక్టర్ ఎం.హరినారాయణన్



నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌తో కలిసి ఆర్డీఓలు, సర్వే ఇన్‌స్పెక్టర్లతో సమావేశమై జిల్లాలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియ పురోగతిపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వేపై ప్రతి మంగళవారం సమీక్షిస్తామని, ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. మిషన్ మోడ్‌లో రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండగా క్షేత్రస్థాయిలో సర్వే అధికారులు అందుకనుగుణంగా పనిచేయడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, డీఆర్వో వెంకటనారాయణమ్మ, ఆత్మకూరు, కావలి ఆర్డీఓలు కరుణకుమారి, శీనానాయక్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి హనుమాన్ ప్రసాద్, సర్వే ఇన్‌స్పెక్టర్స్ పాల్గొన్నారు.



లక్ష్మీపార్వతిని సత్కరిస్తున్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం డైరెక్టర్ సంపత్‌కుమార్

తెలుగుభాష ఔన్నత్యాన్ని దశదిశలా చాటాలి

- రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్ ఎన్.లక్ష్మీపార్వతి

వెంకటాచలం: తెలుగుభాష ఔన్నత్యాన్ని దశదిశలా చాటాలని రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్ ఎన్.లక్ష్మీపార్వతి పేర్కొన్నారు. వెంకటాచలం మండలం సరస్వతీనగర్‌లో ఉన్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ప్రాజెక్టుల వివరాలను కేంద్రం డైరెక్టర్ ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కేంద్రం డైరెక్టర్, విద్యాత్మక, కార్యనిర్వాహక సిబ్బంది లక్ష్మీపార్వతిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుభాషను ప్రపంచ దేశాల పండితులు ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ అని పొగిడారని, అలాంటి గొప్పదైన మన భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంస్కృతం, తెలుగు భాషలు పరస్పరం ఆధారమైనవని పేర్కొన్నారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం 5 ఎకరాల స్థలాన్ని కేటాయించడానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు.

నకిలీ వేలిముద్రలతో రూ.51.25 లక్షల దోపిడీ

- 10 మంది అరెస్ట్
- నిందితులు ప్రకాశం జిల్లా వాసులు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

నెల్లూరు(క్రైమ్): ఏఈపీఎస్ ఆధారంగా నకిలీ వేలిముద్రలతో ప్రజల ఖాతాల్లోని నగదు దోచుకుంటున్న ఓ ముఠాను నెల్లూరు రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం నెల్లూరులోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి నిందితుల వివరాలను వెల్లడించారు. నెల్లూరు రూరల్ మండలం కొత్తవెల్లంటికి చెందిన ఓ మహిళ ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నారు. ఆమెకు నెల్లూరు నగరంలోని బాలాజీనగర్ ఎస్‌బీఐలో అకౌంట్ ఉంది. ఈ ఏడాది మార్చి నుంచి ఏప్రిల్ వరకు ఏఈపీఎస్ ఆధారంగా సైబర్ మోసగాళ్లు రూ.54,495 డ్రా చేశారు. ఆమె సెల్‌ఫోనుకు నగదు డ్రా అయినట్లు ఎలాంటి సందేశం రాలేదు. కొద్దిరోజుల తర్వాత ఆమె తన అకౌంట్‌ను పరిశీలించగా అందులో నగదు డ్రా అయినట్లు తేలింది. ఈ మేరకు ఆమె సోదరుడు నెల్లూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నెల్లూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి కేసు నమోదు చేయగా సైబర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతికత ఆధారంగా నిందితులు ప్రకాశం జిల్లా దోర్నాల మండలానికి చెందిన ఎస్.వెంకటేశ్వర్లు, టి.మధుసూదనరెడ్డి, డి.ఆనందరావు, ఎం.సాయికుమార్‌రెడ్డి, ఆర్.శ్రీనివాసులు, షేక్ ఉమర్, సీహెచ్ సన్నీ, ఎం.యువరాజ్, ఎస్.సుధాకర్, రవీంద్రలుగా గుర్తించి వారిని అరెస్ట్ చేశారు. నిందితులు పది, ఇంటర్మీడియట్, బీటెక్ చదువుకున్నారు. నిందితుల్లో ఒకరు కర్నూలుకు చెందిన డాక్యుమెంటర్ రైటర్ కాగా అతని వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచారు.

ఆధార్ సేకరించి నకిలీ వేలిముద్రలతో..

ఏటీఎం సౌకర్యం లేని ప్రాంతాల్లో బ్యాంకు ఖాతాదారులు వేలిముద్రలు వేసి, ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ (ఏఈపీఎస్) ద్వారా రోజుకు రూ.10 వేల వరకు డ్రా చేసుకునే వెసలుబాటును కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఈ అవకాశాన్ని నిందితులు తమకు అనుకూలంగా మలుచుకున్నారు. ఆన్‌లైన్, రిజిస్ట్రేషన్ శాఖల్లో సమాచారాన్ని సేకరించి అందులో నుంచి వ్యక్తి పేరు, ఆధార్ నంబర్, ఫింగర్‌ప్రింట్‌ను సేకరించి ప్రత్యేక మిషన్స్, యాప్‌ల ద్వారా నకిలీ వేలిముద్రలతో ప్రజల ఖాతాల నుంచి నగదును నిందితులు దోచుకోసాగారు. ఇలా ఇప్పటి వరకు రూ.51.25 లక్షల నగదును దోచేసినట్లు పోలీసులు గుర్తించారు. కొందరు బాధితులను గుర్తించి వారి ఖాతాల్లోకి నగదును క్రెడిట్ చేశామని, మిగిలిన బాధితులను గుర్తించాల్సి ఉందని ఎస్పీ తెలిపారు. కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

1930కు ఫిర్యాదు చేయాలి

సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు లేదా సమీపంలోని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. ఎం.ఆధార్ యాప్ ద్వారా ప్రతి ఒక్కరూ ఆధార్ బయోమెట్రిక్‌ను లాక్ చేసుకుంటే ఏఈపీఎస్ ద్వారా ఖాతా నుంచి నగదు తీసుకోవడం అసాధ్యమన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఆధార్ బయోమెట్రిక్‌ను లాక్ చేసుకుని అవసరం ఉన్నప్పుడు మాత్రమే అన్‌లాక్ చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఏఎస్పీ డి.హిమవతి, నెల్లూరు రూరల్ డీఎస్పీ పి.వీరాంజనేయరెడ్డి, నెల్లూరు రూరల్ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసులురెడ్డి, సైబర్ క్రైమ్ టీమ్ ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'లా నేస్తం'కు మద్దతుగా..

- సంఘీభావం తెలిపిన న్యాయవాదులు

నెల్లూరు(లీగల్): యువ న్యాయవాదులకు 'వైఎస్సార్ లా నేస్తం' చేదోడువాదోడుగా నిలుస్తుందని వైఎస్సార్‌సీపీ లీగల్ జోనల్ ఇన్‌చార్జి రామిరెడ్డి రోజారెడ్డి అన్నారు. జూనియర్ న్యాయవాదులకు ఆర్థికంగా చేయూతనిచ్చే 'వైఎస్సార్ లా నేస్తం' అమలుపై రోజారెడ్డి, నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు మంగళవారం సంఘీభావం తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జేజేలు పలుకుతూ ఆయనకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'లా నేస్తం' లాంటి సంక్షేమ పథకం దేశంలో ఎక్కడా లేదని, రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ న్యాయవాదులకు వృత్తిలో ప్రోత్సాహకరంగా ఉండేలా ఈ పథకాన్ని అమలు చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు షేక్ సుభాని, ట్రెజరర్ ధన్పాల్ రమేష్, మాజీ కార్యదర్శులు టి.గోపాల్‌రెడ్డి, ఎస్.శ్రీధర్, యువ న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న న్యాయవాదులు

పరమేశ్వరి ఆలయాభివృద్ధికి ప్రతిపాదనలు


సుబ్బారెడ్డిని కలిసిన శ్రీనివాసరావు తదితరులు

• టీటీడీ బోర్డు చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి వినతి

నెల్లూరు(బృందావనం): సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి ఆలయ అభివృద్ధికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.2.5 కోట్లు అందజేయాలని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి విన్నవించినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. నెల్లూరు ఎంపీ, వైఎస్సార్‌సీపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సూచనల మేరకు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వైవీని చైర్మన్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కోసం ప్రతిపాదనలు ఇవ్వగా సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించి ఆ ట్రస్ట్ ఈఓకు సిఫార్సు చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా దేవదాయ, ధర్మాదాయ శాఖ అధికారి జె.శ్రీనివాసరావు, కార్యాలయ సూపరింటెండెంట్ వెంకటరమణ, పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి బొగ్గల మల్లికార్జునరెడ్డి, ప్రధాన అర్చకుడు పులికొలను చంద్రశేఖర్, కొవ్వాకొల్లు మధుసూదన, సుతారం సురేష్, కురిచేటి వీరాచారి పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలకు 18 మంది గైర్హాజరు

నెల్లూరు(టౌన్): ఏపీ ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా మొత్తం 18 మంది అభ్యాసకులు గైర్హాజరయ్యారు. పదో తరగతికి సంబంధించి ఇద్దరు, ఇంటర్మీడియట్‌కు సంబంధించి 116 మందికి గానూ 98 మంది హాజరయ్యారు.

వైఎస్ జగన్ మళ్లీ సీఎం అవడం ఖాయం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి, పక్కన వైఎస్సార్‌సీపీ నాయకులు

• కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

ఇందుకూరుపేట: 'సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఆయన్ను ప్రజలు మరోసారి సీఎం చేయడం ఖాయం.' అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పాములవారిపాళెం, కొత్తూరు చింతోపు గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రసన్న విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు దేశంలోనే ఎంతో చెడ్డపేరు కలిగి ఉన్నట్లు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్న సమయంలో బాబు రైతులు, పొదుపు మహిళలను ఏ విధంగా ఇబ్బంది పెట్టాడో ప్రజలందరికీ తెలుసన్నారు. ఆయనది ఐరన్‌లెగ్ అన్నారు. ప్రచార ఆర్భాటంతో గోదావరి పుష్కరాల్లో ప్రజల ప్రాణాలు తీశారన్నారు. బాబు హయాంలో ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు చెప్పారు. రెండు ఎకరాలు మాత్రమే ఉన్న బాబు అధికారాన్ని అడ్డం పెట్టుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడి రూ.4 లక్షల కోట్లు సంపాదించాడని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక బాబు, ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నారన్నారు. వారు ఏం చేసినా ప్రజల మనసుల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే ఉంటారన్నారు. రాజకీయ పార్టీలు, కులమతాలు చూడకుండా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇతర పార్టీల వారికి పథకాలు అందుతుండడంతో వారంతా ప్రస్తుతం జగన్‌వైపే ఉన్నారన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మళ్లీ అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, నాయకులు కైలాసం శ్రీనివాసులురెడ్డి, పేరిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణా.. ఏం అభివృద్ధి చేశారో చెప్పండి


47వ డివిజన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే అనిల్, చిత్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

• సిటీ ఎమ్మెల్యే డాక్టర్ అనిల్‌కుమార్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): 'నారాయణా.. నెల్లూరులో ఏం అభివృద్ధి పనులు చేశారో చెప్పండి. మీరు నగర ప్రజలపై అప్పుల భారం మోపారు.' అని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పి.అనిల్‌కుమార్ తెలిపారు. నగరంలోని 47వ డివిజన్ కుక్కల గుంట, గిడ్డంగి వీధి, రాజేంద్రనగర్, సవరాల వీధి డౌన్ తదితర ప్రాంతాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా అందకపోతే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగేళ్లకు పైగా స్థానిక ప్రజలకు కనిపించని నారాయణ నేడు విలేకరుల సమావేశంలో నగర నియోజకవర్గానికి రూ.4,300 కోట్ల నిధులు తీసుకొచ్చానని మాట్లాడారన్నారు. రూ.1,000 కోట్లు 14 శాతం వడ్డీతో తీసుకొచ్చి ప్రజలపై భారం మోపిన సంగతి గుర్తులేదా అని ప్రశ్నించారు. 300 చదరపు అడుగుల టిడ్కో ఇళ్లకు లబ్ధిదారుల వద్ద రూ.6 లక్షలు వసూలు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. రూ.80 కోట్లతో సర్వేపల్లి కాలువ రీటైనింగ్ వాల్ పనులు ప్రారంభిస్తే అందులో తాను రూ.50 కోట్లు కమీషన్ తీసుకున్నానని మాట్లాడారన్నారు. గత ప్రభుత్వంలో నారాయణ రూ.4,500 కోట్లు తీసుకొచ్చానని చెబుతున్నారని అంటే దాంట్లో రూ.2 వేల కోట్లకు పైగా కమీషన్ తీసుకున్నట్లే అని ఒప్పుకుంటారా అని ప్రశ్నించారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఒప్పుకుంటే నాడు ఏ అభివృద్ధి పనులు చేశారో.. నేడు ఏ పనులు చేశామో నర్తకి సెంటర్‌లో డిస్‌ప్లే పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తనకు 2024లో టికెట్ ఇస్తారో లేదో అని కొందరు మాట్లాడుతున్నారని, ఇస్తారో లేదో ఆరోజు చూడండన్నారు. ఎల్లో మీడియా నాపై విమర్శలు చేస్తుంటే సంతోషంగా ఉందని, తనను తిడుతుంటే అవన్నీ భగవంతుని ఆశీస్సులుగా భావిస్తూ కళకళలాడతానన్నారు.

సమగ్ర దర్యాప్తుతో కేసుల పరిష్కారం

• శాంతిభద్రతలను పరిరక్షించాలి
• ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి


వేదాయపాళెం ఇన్‌స్పెక్టర్ నారాయణకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ


నెల్లూరు(క్రైమ్): 'సమగ్ర దర్యాప్తుతోనే కేసులు పరిష్కారమవుతాయి. కేసుల నమోదు మొదలు న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు వరకు ప్రతి అంశాన్ని పరిశీలించాలి. నేరస్తులకు శిక్షలు పడేలా చేయాలి.' అని ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు. నెల్లూరులోని ఉమేష్‌చంద్ర మెమోరియల్ కాన్ఫరెన్స్‌హాల్లో ఆయన మంగళవారం పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత సర్కిల్స్ వారీగా గ్రేవ్, నాన్ గ్రేవ్, హత్య, ప్రాపర్టీ కేసులపై సమీక్షించారు. పెండింగ్ కేసుల ఛేదన, నేర నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. చట్టపరిధిలో సమగ్ర విచారణ జరిపాలని, జవాబుదారీతనంతో ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలన్నారు. పోక్సో, మహిళలకు సంబంధించిన కేసుల్లో నిర్ణీత గడువులోగా కోర్టులో చార్జిషీట్‌లు దాఖలు చేయడంతోపాటు వివరాలను సీసీటీఎన్‌ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, నిబంధనల ఉల్లంఘనులపై కేసులు నమోదు చేయాలన్నారు. సైబర్ నేరాలు, దిశ యాప్, ఎల్‌హెచ్‌ఎంఎస్ తదితరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సెబ్, పోలీసు అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకుని మాదక ద్రవ్యాల విక్రయాలు, సేవనం, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలన్నారు. గంజాయి విక్రయాలు, సేవనం, అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. అనంతరం గతనెలలో కేసుల ఛేదనతోపాటు వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. సమావేశంలో ఏఎస్పీలు డి.హిమవతి, శ్రీనివాసరావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

'పద్మ' అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(మినీబైపాస్): గణతంత్ర దినోత్సవం-2024 సందర్భంగా ప్రకటించే దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి.పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్, ఇంజినీరింగ్, ప్రజా వ్యవహారాలు, పౌర సేవలు, వాణిజ్యం, పరిశ్రమల రంగాల్లో విశిష్ట సేవలందించిన వారు రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ https://awards.gov.in వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. యువజన సభ్యులు వారి దరఖాస్తు కాపీని ఏకే నగర్‌లోని సెట్నెల్ కార్యాలయాలని పంపాలన్నారు. దానిని పరిశీలించి అర్హత కలిగిన వారిని కలెక్టర్ ఆమోదంతో తదుపరి చర్య కోసం పంపుతామని తెలియజేశారు.


నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 145
లేయర్ (లైవ్)	: 108
బ్రాయిలర్ చికెన్	: 250
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 276
లేయర్ చికెన్	: 184



పొదలకూరు నిమ్మధరలు (కిలో)

పెద్దవి	: రూ.25
సన్నవి	: రూ.15
పండ్లు	: రూ.5



తెలుగుదేశానికి ప్రజల్లో ఆదరణ లేదు

• కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

అల్లూరు: 'తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఆదరణ లేదు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోయి భూస్థాపితం అవడం ఖాయం.' అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక కోనేటి సెంటర్‌లో మంగళవారం రామిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా నాయకుడు షేక్ బాబు, సచివాలయం-1 కన్వీనర్ షేక్ జంషీర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబుకు ఓటమి కళ్ల ముందు కనిపిస్తోందన్నారు. అందుకే ఇవే నాకు చివరి ఎన్నికలంటూ సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఒంటరిగా పోటీ చేసి వైఎస్సార్‌సీపీని ఎదుర్కోవడం కష్టమని తెలిసి బాబు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని చెప్పారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించకుండా జన్మభూమి కమిటీల పేరుతో దోచేశారన్నారు. నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వినూత్న పథకాలను ప్రవేశపెట్టి నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేస్తోందన్నారు. తమ ప్రభుత్వానికి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు పసలేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. వారిని ప్రజలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఊటు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, మేడా కృష్ణారెడ్డి, దైవాదీనం, ఉస్మాన్ షరీఫ్, నిమ్మల భాస్కర్, బత్తల సుధా తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

మాదక ద్రవ్యాలతో జీవితం చిత్తు

• నగరంలో భారీ హోర్డింగ్‌ల ఏర్పాటు



నెల్లూరులో ఏర్పాటు చేసిన హోర్డింగ్

నెల్లూరు(క్రైమ్): రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దంటూ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్పీ డి.హిమవతి పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో పోలీస్, సెబ్ అధికారులు విద్యార్థులకు ప్రత్యేక సదస్సులు పెడుతున్నారు. మరోవైపు యువతా మేలుకో.. భవితను మలుచుకో... డ్రగ్స్‌ను వదులుకో.. డ్రగ్స్ రహిత సమాజం - సంక్షేమానికి సంకేతమంటూ ముద్రించిన హోర్డింగ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. నగర ట్రాఫిక్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్, నార్త్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మిద్దె నాగేశ్వరమ్మ, సౌత్ ఆర్‌ఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్, జేమ్స్‌గార్డెన్స్, వీఆర్సీ, మద్రాస్ బస్టాండ్ తదితర పది ప్రాంతాల్లో భారీ హోర్డింగ్‌లను పెట్టారు.